

సాహిత్య శిఖరం ఆమె.. విద్యాకుసుమం ఆమె..
అభ్యుదయ భావజాలమే ఆమె ఆభరణం..
తెలుగు భాషావృద్ధికి ఆమె కృషి అమోఘం..
సాగరతీరం కాకినాడలో ఎన్నో తరాలను
తీర్చిదిద్దిన సుజ్ఞాని ఆమె..
బతుకునిచ్చే పాఠాలు, జీవన వికాసానికి
పాటవాలు నేర్పిన ఉపాధ్యాయినిగా..
విద్య, సాహిత్య, సేవా రంగాలను
సమాజహితంగా ఏలిన మహారాణిగా..
సామాజిక దృక్పథమై అనేక వేదికలపై వినిపించిన సబలవాణి..
కాకినాడ ఐడియల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిరంజీవినీ కుమారి..
ఆమె పరమపద సోపానం.. కాకినాడను దుఃఖసాగరంలో ముంచింది.
వయోభారంతో ఆమె వెడలినా.. ఆమె జీవన ప్రస్థానం..
వేనవేల మంది మదిలో.. కాకినాడ హృదిలో ఆమె 'చిరంజీవిని'..
అందుకే ఆమెను 'మదర్' ఆఫ్ కాకినాడ అనడంలో ఏ మాత్రం సందేహం లేదు..



చిరంజీవినీ కుమారి(ఫైల్)



కాకినాడ మదిలో చిరంజీవినే..

అస్తమించిన అభ్యుదయవాది చిరంజీవినీ కుమారి

94 ఏళ్ల వయసులో గుండెపోటుతో మృతి



చిరంజీవినీ కుమారి భౌతికకాయం వద్ద నినాదాలు చేస్తున్న వామపక్ష నాయకులు

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)/కాకినాడ రూరల్: అభ్యుదయవాది, సాహితీవేత్త, విద్యా రంగానికి మార్గదర్శకురాలు, సామాజికవేత్త, కాకినాడలోని ఐడియల్ విద్యాసంస్థల కరస్పాండెంట్, కార్యదర్శి డాక్టర్ పి.చిరంజీవినీ కుమారి(94) ఆదివారం మధ్యాహ్నం గుండెపోటుతో ఇంటివద్ద తుదిశ్వాస విడిచారు. 1931, మార్చి 30న ఆమె జన్మించారు. చిరంజీవినీకుమారి భర్త పేరు పాలెపు శర్మ.. స్వాతంత్ర్య సమరయోధుడు..ఆయన కొన్నేళ్ల కిందట మరణించారు. వీళ్లకి ఇద్దరు కుమారులు.పెద్ద కుమారుడు పీబీఎస్ గోపాల్ వృత్తి రిత్యా వైద్యుడు విదేశాల్లో ఉంటున్నారు. చిన్నకుమారుడు పీఎస్ఎస్ కిరణ్.. కాకి నాడలోనే ఉంటూ కుటుంబ వ్యాపారాలు చూసుకుంటున్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా చిరంజీవినీ కుమారి గుర్తింపు పొందారు. మానవ మనుగడకు మూలాలే ప్రధా నం. వాటిని అసలు మరిచిపోకూడదనే ఆమె.. ఆస్తులను పంచి ఇచ్చినట్టుగానే వాటిని పిల్లలకు పంచి ఇవ్వాలని చెబుతూ ఉండేవారు. ఆమె మానవ విలువలపైనే వేదికలపై ప్రసంగించేవారు. మానవసంబంధాలు మృగ్యమైపోతున్నాయని వాటిని కాపాడాలని పదే పదే చెప్పేవారు. తూర్పుగోదావరి జిల్లా రచయితల సంఘం కార్యదర్శిగా జిల్లాలో భాషా సాహిత్యాభివృద్ధికి విశేష కృషి చేశారు. ఐడియల్ కళాశాలలో తెలుగు భాషను మాత్రమే ద్వితీయ భాషగా కొనసాగిస్తూ తెలుగు భాషా సంస్కృతి వికాసానికి ఎనలేని సేవలందించారు.మహాకవి శ్రీశ్రీ స్వపతి, వెయ్యేళ్ల తెలుగు సాహిత్య వేడుకలు, డాక్టర్ గరికిపాటి నరసింహారావు మొదటి సహస్రావధానం మొదలైన కార్యక్రమాలు ఐడియల్ విద్యాసంస్థల ఆధ్వర్యంలోనే నిర్వహించారు. కాకినాడ రూరల్ మండలంలోని కొవ్వాడ గ్రామాన్ని దత్తత తీసుకుని అక్కడ యువతకు ఉపాధికి కృషి చేశారు. మహిళలు, పిల్లలు, తదితర యువతీయువకుల్లోని ప్రతిభాపాటవాలను వెలికితీయిస్తున్నారు.

1970లో కళాశాల పెట్టి..

కాకినాడ జిల్లా కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో ఆంగ్ల అధ్యాపకురాలిగా కొంత కాలం పనిచేసిన చిరంజీవినీకుమారి డాక్టర్ పీవీఎన్ రాజుతో కలిసి 1970లో ఐడి యల్ జూనియర్ కళాశాలను ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది ప్రముఖులు ఈ కళాశాలలో చదివిన వారే. నేడు డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల్లో ఎంతో మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఆమె కాకినాడ అన్నవరం సత్యవతీదేవి మహిళా కళాశాల ఫౌండర్ మెంబర్‌గా, ఐడియల్ జూనియర్, డిగ్రీ కళాశాల, ఐడియల్ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్‌కు ఫౌండర్ సెక్రటరీగా, ఐడియల్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఫౌండర్ మెంబర్ ఆఫ్ ఏయూ పీజీ సెంటర్ కాకినాడ, ఏపీ స్టేట్ ప్రైవేట్ కాలేజీస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, వేణుగోపాల సంస్కృత ప్రచార సభ కాకినాడ సెక్రటరీగా, తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంఘం సెక్రటరీగా, గిరిజన ప్రాంతంలోని 'స్పందన' స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్‌గా, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా, రాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘం వైస్ ప్రెసిడెంట్‌గా, ఆంధ్ర ప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ సభ్యురాలిగా, జనవిజ్ఞాన వేదిక స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలిగా, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య సభ్యురాలిగా, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ సాధన సమితి వైస్ ప్రెసిడెంట్‌గా, జిల్లా అక్షరాస్యత సమితి 'అక్షర గోదావరి' సభ్యురాలిగా, జిల్లా విద్యా కమిటీ, జిల్లా టీబీ నియంత్రణ కమిటీ, జిల్లా అధికార భాషా సంఘం సభ్యురాలిగా ఎలా ఎన్నో పదవులను ఆమె చేపట్టారు. 2005లో న్యూఢిల్లీ వారు మదర్ ఇండియా జాతీయ అవార్డు అందజేశారు.హైదరాబాద్‌లో తుమ్మల వెంకట్రామయ్య సాహితీ సత్కారం, 2011లో శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తిపురస్కారం, 2012లో షీ ఫౌండేషన్ హైదరాబాద్ వారు ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్,ఉమెన్ పురస్కారం అందజేశారు. 2014లో ఐ.పోలవరంలోని పుల్లెల తాతయ్య మెమోరియల్ అసోసియేషన్ వారు ఇంటిగ్రల్ హ్యూమనిస్ట్ అవార్డు అందజేశారు.

ఎన్నో రచనలు..

రచయితగా అనేక పుస్తకాలు రచించారు. 3-బుక్స్ ఆఫ్ తెలుగు పొయిట్రీ, బుక్ ఆఫ్ పోయమ్స్ ఆఫ్ 32 ఉమెన్ రైటర్స్ ఆఫ్ సోవియట్ ల్యాండ్ 'లేత మందారాలు.. రక్త సిందూరాలు',ఎ బుక్ ఆఫ్ స్టోరీస్ ట్రాన్స్‌లేటెడ్ ఫ్రమ్‌ఆర్మీనియన్ రైటర్స్ ఎస్సె షల్లీ తుమాన్యాన్..'ఆర్మీనియా కథలు- గాథలు '..'తూర్పుగోదావరి జిల్లా చరిత్ర- సం స్కృతి', గోదావరి కథలు-అలలు(తూర్పుగోదావరి జిల్లా కథల సంకలనం),ఎ రైటర్ ఆఫ్ అబౌట్ 80 ఎస్సేస్ ఇన్ ఏరియా ఆఫ్ లిటరేచర్, సోషల్ అండ్ ఉమెన్ ఏస్పెక్ట్స్, అబౌట్ 20 రేడియో టాక్స్ (మంచి వక్త, విమర్శకురాలు) ఉన్నాయి.

నేడు అంత్యక్రియలు

కాకినాడ ప్రతాప్‌నగర్‌లోని ఆమె నివాసం నుంచి సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు చిరంజీవినీ కుమారి భౌతికకాయాన్ని ఊరేగింపుగా ఇంద్రపాలెం లాకుల వద్ద గల ఐడియల్ కళాశాలకు తీసుకెళ్లనున్నారు. విద్యార్థులు, ప్రముఖుల సందర్శనార్థం ఆమె పార్థివదేహాన్ని అక్కడ ఉంచనున్నారు. అక్కడి నుంచి 3 గంటలకు శ్మశానానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు కళాశాల గవర్నింగ్ బాడీ తెలిపింది.

పలువురి సంతాపం

ఐడియల్ కళాశాల అధినేత డాక్టర్ చిరంజీవినీకుమారి మృతిపట్ల సీపీఎం కాకినాడ జిల్లా కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు బహుముఖ ప్రజ్ఞాశాలిగా చిరంజీవిని కుమారిని అభివర్ణించారు. కాకినాడకు సంబంధించిన అనేక సమస్యలు, ముఖ్యంగా మహిళా సమస్యలపై ఆమె స్పందించేవారన్నారు. సదస్సులు, చర్చల ద్వారా నిరంతరం ప్రజలను జాగృతం చేసేవారని గుర్తుచేసుకున్నారు. ఆమె మరణం అన్నిరంగాలకు తీరని లోటన్నారు. యూటీఎఫ్ నాయకులు చక్రవర్తి, ఐ.ప్రసాదరావు, నగేష్, సూరిబాబు ప్రగాఢ సంతాపం తెలిపారు. అనేకమార్లు యూటీఎఫ్ సభలకు వచ్చిన సందేశాలిచ్చారన్నారు. కాకినాడలో జరిగిన యూటీఎఫ్ స్వర్ణోత్సవ సభలకు తనవంతు సహాయ, సహకారాలు అందించారని రాష్ట్ర మాజీ కార్యదర్శి ప్రభాకర వర్మ తెలిపారు. ఆమె మరణం సాహిత్యలోకానికి, కాకినాడ నగరానికి తీరని లోటని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు తెలిపారు. విద్య, సాహిత్య, సేవా రంగాల్లో సుదీర్ఘకాలం అలుపెరుగని యోధురాలిగా గుర్తింపు తెచ్చుకున్న అందరికీ ఆదర్శమన్నారు.

ఐపీఎల్ షో అదిరే!

కాకినాడలో క్రికెట్ సందడే..



కార్పొరేషన్(కాకినాడ), జూన్ 1(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో ఆదివారం క్రికెట్ అభిమానులతో సందడి నెలకొంది. క్రికెట్ ప్రేక్షకుల కోసం బీసీసీఐ దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా కాకినాడలో ఏర్పాటు చేసిన ఐపీఎల్ లైవ్ మ్యాచ్ వీక్షణకు పది వేల మంది క్రికెట్ అభిమానులు విచ్చేసినట్టు అంచనా. వర్షం కారణంగా మ్యాచ్ ఆలస్యం కావడంతో కొంతమంది నిరాశతో వెనుదిరిగారు. వర్షం తగ్గిన తర్వాత 9.45 గంటలకు పంజాబ్, ముంబాయి జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభం కావడంతో అధిక సంఖ్యలో క్రికెట్ అభిమానులు తరలివచ్చి ఆనందంగా వీక్షించారు.రాజ్యసభ ఎంపీ, ఏసీఏ సెక్రటరీ సానా సతీష్‌బాబు పట్టుదలతో ఐపీఎల్ ఫైనల్ లైవ్ స్ర్కీనింగ్ చూసే ఏకైక ఫ్యాన్ పార్క్ కాకినాడలో ఏర్పాటు చేశారు.లైవ్ మ్యాచ్ స్ర్కీనింగ్,ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లు, డీజే సంగీతం, ఫుడ్‌కోర్ట్స్‌కుటుంబ వినోదం ఉన్నాయి.కాకినాడ సిటీ, రూరల్ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, పంతం నానాజీ,ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, కర్రి పద్మశ్రీ,కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జేసీ రాహుల్ మీనా తదితరులు వచ్చారు.

ఎక్కడైనా రేషన్!

రేషన్ పంపిణీ ప్రారంభంలో మంత్రి నాదెండ్ల మనోహర్

- వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్
- ఉదయం 8 నుంచి పంపిణీ
- డీలర్ల అవకతవకలు సహించం
- ప్రజలు ఫిర్యాదు చేయవచ్చు
- డిపో వద్ద నెంబర్ల ఏర్పాటు
- బియ్యం స్మగ్లింగ్ చేస్తే పీడీ యాక్ట్
- 21 రోజుల్లో కొత్త కార్డులు





సర్పవరంలో వృద్ధుడి ఇంటికెళ్లి రేషన్ పంపిణీ చేస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్.. పిఠాపురంలో కార్డుదారులతో మాటామంతీ

పిఠాపురం, జూన్ 1(ఆంధ్రజ్యోతి): కార్డుదారులు తమకు నచ్చిన లేదా దగ్గరగా ఉన్న చౌక ధరల దుకాణం ద్వారా సరుకులు తీసుకునే అవకాశాన్ని కల్పించామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. పిఠాపురం నూకాలమ్మ గుడి వీధి 18వ వార్డులో చౌక ధరల దుకాణం ద్వారా ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా సరుకుల పంపిణీని ప్రారంభించారు.ఈ పోస్ యంత్రంపై కార్డుదారులు వేలిముద్ర వేసిన తర్వాత వారికి సరుకులను అందజేసి మాట్లాడారు. ప్రతి దుకాణానికి నిర్దేశించిన కోటా కంటే అదనంగా పదిశాతం సరుకులు పంపామని చెప్పారు. చౌక ధరల దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీలో ఎక్కడ తప్పు జరిగినా తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు. కార్డుదారులు ఫిర్యాదు చేసేందుకు వీలుగా అన్ని అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ప్రతి చౌక ధరల దుకాణం వద్ద డీలరు పేరు, షాపు నెం బరు ఇతర వివరాలు ప్రదర్శించడంతో పాటు వాటిపైనే డీఎస్‌వో, తహశీల్దార్, ఇతర అధికారుల ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఈ ఫోన్ల ద్వారా లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి సరుకుల పంపిణీలో ఫిర్యాదులు, సలహాలు, సూచనలు ఉండే తెలపవచ్చునని చెప్పారు. తూకం, సరుకుల నాణ్యత తదితర అంశాల్లో లోపాలు ఉన్నా, సమయానికి తెరవకున్నా ఫిర్యాదు చేస్తే తక్షణం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వీటిని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కమిషనర్ నేతృత్వంలోని కేంద్ర కార్యాలయం నిరంతరం సమీక్షిస్తూ ఉం టుందని తెలిపారు. రేషన్ డిపోల ద్వారానే కార్డుదారులకు నిజాయితీగా సరుకులు అందు తాయని చెప్పారు. కాకినాడ పోర్టు ద్వారా జరిగే బియ్యం స్మగ్లింగ్ అరికట్టామని, అక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. బియ్యం స్మగ్లింగ్‌పై పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేస్తున్నామని చెప్పారు. రేషన్ షాపులు ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ ప్రతి రోజూ ఉదయం 8నుంచి 12 గంటల వరకూ, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ తెరిచి ఉంటాయని తెలిపారు. కాకినాడ జిల్లాలో 65 ఏళ్ల దాటిన వృద్ధులు, దివ్యాంగులు 71 వేల మంది ఉన్నారని గుర్తించామని, వీరికి ప్రతి నెలా 5వతేదీ లోగా సరుకులు అందించి ఫొటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. పింఛన్ల పంపిణీ మాదిరిగా గంటగంటకు, ప్రతి రోజూ సరుకుల పంపిణీ వివరాలు తెలిపేందుకు ప్రత్యేక యాప్ రూపొందించామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందని చెప్పారు. కొత్తకార్డులు, సభ్యులు చేర్పు, తొలగింపు, చిరునామాల మార్పు తదితరాల కోసం చేసిన దరఖాస్తులను 21 రోజుల్లో పరిష్కరించి కొత్తకార్డులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పం తం నానాజీ, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎస్ఎన్ వర్మ, పెండెం దొరబాబు, జనసేన పిఠాపురం ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్,కలెక్టర్ సగిలి షాన్‌మోహన్, జేసీ రాహుల్ మీనా,పాడా పీడీ చైత్రవర్షిణి, 18వ వార్డు కౌన్సిలరు పంపనబోయిన అన్నపూర్ణ పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

కలెక్టరేట్(కాకినాడ), జూన్ 1(ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం సోమవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కాకినాడ కలెక్టరేట్‌లో యథావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు.

సీలేరులో చిక్కుకున్న యువకులు 7

- రక్షించిన పోలీసులు, మోతుగూడెం ఎంపీటీసీ బృందం

ప్రశాంతంగా పోలీస్ కానిస్టేబుల్స్ రాత పరీక్ష 7



గండేపల్లిలో పరీక్షలు రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

అన్నవరం దేవస్థానంలో ఇద్దరు ఉద్యోగుల తాత్కాలిక తొలగింపు 7



నేడో..రేపో

ఓపెన్ రీచ్‌లు నిలిపివేత?

(రాజమహేంద్రవరం - ఆంధ్రజ్యోతి)

వర్షాకాలం ఆరంభం కావడంతో ఉమ్మడి గోదావరి జిల్లా పరిధిలోని ఓపెన్ ఇసుక రీచ్‌లన్నీ మూసివేయనున్నారు. ఈ మేరకు రేపో మాపో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. మొత్తం 24 ఓపెన్ రీచ్‌లు మూత పడుతున్నట్టు సమాచారం. ఇక 18 డీసిల్టేషన్ పాయింట్ల ద్వారా మాత్రమే ఇసుక తీస్తారు. ప్రస్తుతం ఓపెన్ రీచ్‌లు, డీసిల్టేషన్ పాయింట్లలో కూడా ఇసుక అక్రమాలు జోరుగా సాగుతున్నాయి.అఖండ గోదావరిలో అక్రమ డెడ్జింగ్ సాగుతోంది.ఇక నైరుతీ రుతుపవనాలు ప్రవేశించడం,వర్షాలు రానుండడంతో గోదావరికి వరదలు వచ్చే అవకాశం ఉన్నందున రేపో మాపో అధికారికంగా ఓపెన్ రీచ్‌లు మూసివేసే అవకాశం ఉంది. జిల్లా,ఇతర ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేసిన 13 స్టాక్ పాయింట్ల ద్వారా ఇసుక విక్రయాలు జరుపుతారు. ఇప్పటికే అక్కడ ధరలు కూడా నిర్ణయించారు. కానీ వీటిని సోమవారం అధికారికంగా ప్రకటించనున్నారు. వర్షాకాలంలో ఇసుక ఇబ్బంది లేకుండా స్టాక్ పాయింట్లలో నిల్వ చేశారు. వర్షాలు వచ్చినా డీసిల్టేషన్ తీసే అవకాశం ఉన్నందున అక్కడ పని కొనసాగుతోంది. బాగా వరదలు వస్తే ఆగిపోతుంది. స్టాక్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. ఓవర్ లోడింగ్,అనధికార ఇసుక రవాణా మార్గాలపై పోలీసులు కఠిన నిఘా పెట్టాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. మరో పక్క గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2021 మే నుంచి 2024 మే వరకూ జిల్లాలో జరిగిన అక్రమ తవ్వకాలపై విచారణ మొదలైంది.

ఆనంద ఆదివారం

- ఎన్టీఆర్ బీచ్‌కి పోటెత్తిన సందర్శకులు
- ఉల్లాసంగా గడిపిన చిన్నారులు

సర్పవరం జంక్షన్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): సుందర తీరాన.. ఆనంద సాగరాన సువిశాల సాగర తీరంలో సముద్ర అలల హోరునుంచి వచ్చే చల్లనిగాలులతో సూర్యారావుపేట సాగర తీరం పర్యాటకులకు కనువిందు చేసింది. కాకినాడ ఎన్టీఆర్ బీచ్ సందర్శకులతో ఆదివారం కిటకిటలాడింది. జిల్లాలోనే ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఎన్టీఆర్ బీచ్‌లో సెలవు రోజున చల్లని గాలులతో ఆనందంగా గడిపేందుకు కుటుంబ సభ్యులు చిన్నారులతో వేలసంఖ్యలో తరలివచ్చారు. చిన్నారులు సముద్రపు ఇసుకతో ఆటలు ఆడుతూ ఎంజాయ్‌చేశారు. యువత సముద్రంలో ఈత కొడుతూ, ఆటలు ఆడుతూ కేరింతలతో ఆనందోత్సాహాలతో ఉల్లాసంగా గడిపారు. కొంత మంది యువత సముద్రపు ఇసుకలో బైక్ రైడింగ్‌లు చేస్తూ అలరించారు. సముద్రతీరంలో రద్దీ తీవ్రంగా ఉండడంతో బీచ్‌లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాకినాడ మెరైన్ సీఐ రామ్మోహన్‌రెడ్డి, తిమ్మాపురం ఎస్ఐ గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. సముద్రంలో లోపలికి వెళ్లొదని హెచ్చరించారు.

సముద్రతీరంలో సందర్శకుల కోలాహలం



ఎన్జీవో సంఘం రాష్ట్ర నూతన అధ్యక్షుడు

విద్యాసాగర్‌కు ఘన సత్కారం



విద్యాసాగర్‌ను గజమాలతో సత్కరిస్తున్న ఎన్జీవో సంఘ నేతలు

కాకినాడ సిటీ, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఎన్జీవో సంఘ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ప్రమాణం చేసిన ఆలపాటి విద్యాసాగర్‌ను ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఎన్జీవో సంఘ నేతలు ఆదివారం గజమాలతో ఘనంగా సత్కరించారు. విజయవాడలో జరిగిన ప్రమాణ స్వీకారోత్స వానికి జిల్లా నుంచి పలు వురు నేతలు తరలి వెళ్లారు. ఆయన మరిన్ని పదవులు అధిరోహించాలని పలువురు అన్నారు. కార్యక్రమంలో ఎన్జీవోల సంఘ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు గుద్దటి రామ్మోహనరావు, జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా సహాధ్యక్షుడు మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తిబాబు, సరెళ్ల చంద్రరావు, ఏపీటీఎస్‌ఏ రాష్ట్ర అధ్యక్షుడు పాము శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

లోవకు పోటెత్తిన భక్తులు

● ఆలయానికి రూ.6.83 లక్షల ఆదాయం





తునిరూరల్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధి పుణ్యక్షేత్రం లోవ దేవస్థానం భక్తులతో ఆదివారం కిటకిటలాడింది, వేకువజామునే తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. ప్రత్యేక క్యూ లైన్‌లో బారులు తీరి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దీనిలో భాగంగా వివిధ విభాగాల ద్వారా రూ. 6.83 లక్షల ఆదాయం సమకూరినట్టు ఈవో విశ్వనాథ్‌రాజు తెలిపారు.

క్యూలైన్‌లో బారులు తీరిన భక్తులు, తలుపులమ్మ వారు

భార్య అదృశ్యంపై భర్త ఫిర్యాదు

అమలాపురం రూరల్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): భార్య అదృశ్యంపై భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అమలాపురం మండలం రోళ్లపాలెం గ్రామానికి చెందిన ఉండ్రాజవరపు నందిని (21) గత నెల 30న చర్చికి వెళుతున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లింది. భార్య ఆచూకీ తెలియకపోవడంతో ఆదివారం అమలాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మూడేళ్ల క్రితం నందిని, జగదీష్ ప్రేమ వివాహం చేసుకున్నారు.

కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ సీఐ పి. వీరబాబు తెలిపారు.

వేర్వేరు ఘటనల్లో నలుగురి మృతి

● గోదావరి నదిలో మునిగి ఒకరు... రోడ్డుప్రమాదంలో మరొకరు... క్వారీలో జారిపడి ఇంకొకరు.. రైలు ఢీకొని యువకుడు..



గోదావరి నది నుంచి మృతదేహాన్ని బయటకు తీస్తున్న స్థానికులు

కొవ్వూరు, జూన్ 1 (ఆంధ్రజ్యోతి) : గోదావరి నదిలో గుర్తుతెలియని మృతదేహాన్ని కొవ్వూరు పట్టణ పోలీసులుఆదివారం సాయంత్రం గుర్తించారు. స్థానిక లాంచీలరేవు సమీపంలో మృతదేహం తేలి ఉందని సమాచారం రావడంతో పట్టణ సీఐ పి. విశ్వం సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీయించారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి వద్ద లభించిన ఆధార్‌కార్డు ఆధారంగా గుంటూరు జిల్లా మంగళగిరి బాలాజీనగర్‌కు చెందిన మందిశెట్టి శ్రీనివాసరావు (55)గా గుర్తించారు. ఈమేరకు ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసినట్టు పోలీసులు తెలిపారు.

నల్లమెటల్ క్వారీలో...

రౌతులపూడి, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): మూలగపూడి సర్వేనెంబర్- 1లో గల నల్లమెటల్ క్వారీలో పడి ఆదివారం ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అనంతపురం జిల్లాకు చెందిన వడ్డే ఉమామహేష్ (37) విష్ణు మెటల్ గ్రానైట్ అండ్ సప్లయర్స్‌లో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఆదివారం క్వారీలో డ్రిల్లింగ్ చేస్తుండగా జారిపడి తీవ్ర గాయాల పాలయ్యాడు. దీంతో హుటాహుటిన కాకినాడ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్టు ఎస్‌ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

అనంతపల్లి హైవేలో...

నల్లజర్ల, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): నల్లజర్ల మండలంలోని అనంతపల్లి హైవేలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రకాశరావు పాలెంకి చెందిన చికిలే వెంకటేష్ (34) అక్కడికక్కడే మృతిచెందాడు. ఈయన యర్నగూడెం వెళ్లి తిరిగి వస్తుండగా వెనుక నుంచి వ్యాన్ ఢీకొంది. దీంతో కుటుంబ సభ్యులు భోరున విలపిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపారు.

రైలు ఢీ కొని ..

తుని రూరల్, జూన్1 (ఆంధ్రజ్యోతి): రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన తుని రైల్వేపోలీస్‌స్టేషన్ సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. రావికంపాడు - పిఠాపురం రైల్వేస్టేషన్ల మధ్య విశాఖపట్నం నుంచి రాజమండ్రి వైపు వెళ్తున్న గుర్తుతెలియని రైలు సుమారు 35 సంవత్సరాలు వయస్సుగల వ్యక్తిని ఢీ కొట్టగా ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్టు రైల్వే ఎస్‌ఐ జి. శ్రీనివాస్ తెలిపారు. మృతుడు పింక్ కలర్ టీషర్ట్, నీలం రంగు జీను ఫ్యాంట్ ధరించినట్టు ఆయన వెల్లడించారు. ఈయన సంబంధీకులు ఉంటే తుని రైల్వే పోలీసులను సంప్రదించాలని ఎస్‌ఐ సూచించారు.



రథంపై విహరిస్తున్న స్వామి, అమ్మవార్లు

సత్యదేవుడికి వేడుకగా రథోత్సవం

అన్నవరం, జూన్ 1(ఆంధ్రజ్యోతి): రత్నగిరి వాసుడైన సత్యదేవుడికి ఆదివారం స్వామి వారి ఆర్జిత సేవ రథోత్సవం వేడుకగా జరిగింది. ఉదయం స్వామి, అమ్మవార్లను రథంపై ఆశీనులు గావించి ప్రత్యేక పూజల అనంతరం తూర్పురాజగోపురం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. అనంతరం హారతులిచ్చి తిరిగి స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రధానాలయానికి తీసుకెళ్లారు.

విద్యార్థుల అపూర్వ కలయిక



వేళంగి హైస్కూల్‌లో కలుసుకున్న 1999-2000 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు

కరప, జూన్1 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కరప మండలం వేళంగి మెర్లాస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక జరిగింది. 1999- 2000 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు కుటుంబ సమేతంగా కలుసుకుని ఆనాటి జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన తెలుగు తల్లి విగ్రహాన్ని అప్పటి ప్రధానోపాధ్యాయులు నేమాని వెంకటరామారావు, పట్టాభిరామారావు ఆవిష్కరించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను బాణసంచా కాల్పుల నడుమ పూలబాటలో వేదిక వరకు సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించి జ్ఞాపికలు బహూకరించారు. అనంతరం వారితో కలిసి గ్రూపు ఫొటోలు తీయించుకుని సందడి చేశారు. దీనిలో భాగంగా పలువరు మాట్లాడారు. అసోసియేషన్ ఆఫ్ ఫ్రెండ్స్ ఫర్ ఎవర్ ఆధ్వర్యంలో కేవీవీఎస్ఎస్ గుణేశ్వరరావు(గుణ) అధ్యక్షతన జరిగిన ఆత్మీయ స్నేహ సమ్మేళనంలో మెర్ల వీరయ్యచౌదరి, డాక్టర్ బొండా వెంకన్నరావు, హెచ్ఎం కె.భారతి, పూర్వ విద్యార్థులు గరగ అనిత, హేమారావు, వనుం ఉపేంద్రనాథ్, కడలి లోవరాజు, బి.సతీష్, సీతాలక్ష్మి, తాతాజీ, అడపా వెంకటేశ్వరరావు, చుక్క మంగాదేవి, సత్యవతి, వీరలక్ష్మి, శేషవతి, కార్తీక, బి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

భారీ తాచుపాము

హల్‌చల్

● భయాందోళన చెందిన వాకలగరువు గ్రామస్థులు



వాకలగరువులో పామును పట్టుకున్న స్నేక్‌క్యాచర్ గణేష్ వర్మ

అంబాజీపేట, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం వాకలగరువులో భారీ తాచుపాము ఆదివారం హల్‌చల్ చేసింది. గ్రామానికి చెందిన జొన్నాడ ఈశ్వరరావు ఇంటి వద్ద ఐదు అడుగుల గోధుమ నాగు కనిపించడంతో స్నేక్ క్యాచర్ గణేష్‌వర్మకు సమాచారం అందించారు. ఆయన వచ్చి పామును బంధించి జన సంచారం లేని ప్రదేశంలో వదిలాడు.

బైకును దౌర్జన్యంగా తీసుకెళ్లిన వ్యక్తులపై కేసు

అమలాపురం రూరల్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): మోటారుబైకును దౌర్జన్యంగా తీసుకువెళ్లిన వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈదరపల్లి ఆర్ఆర్‌నగర్‌లో మోటారు బైకు మెకానిక్‌గా షేక్ మజీద్‌బాషా పనిచేస్తున్నాడు. పి.గన్నవరం మండలం కె.ముంజవరం గ్రామానికి చెందిన అడబాల నారాయణ ఐదు నెలల క్రితం రాయల్‌ఎన్‌ఫీల్డ్ మోటారు బైకును మరమ్మతుల నిమిత్తం ఇచ్చాడు. ఎంతకు మోటారుసైకిల్‌ను బాగుచేసి ఇవ్వకపోవడంతో మెకానిక్ వద్దనున్న వేరొకరికి చెందిన రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటారుసైకిల్‌ను స్నేహితులతో కలిసివచ్చి దౌర్జన్యంగా తీసుకువెళ్లాడు. నజీద్‌బాషా ఫిర్యాదు మేరకు నారాయణతో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ పి.వీరబాబు తెలిపారు.

మినీ మాల్స్‌గా రేషన్ దుకాణాలు!

వలసపాకలలో వృద్ధుడి ఇంటికెళ్లి రేషన్ అందించిన మంత్రి నాదెండ్ల, ఎమ్మెల్యే నానాజీ



వలసపాకలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల

సర్పవరం జంక్షన్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): 'పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. వైసీపీ అధికారంలోకి వచ్చాక స్వలాభం కోసం ఎండీయూ వ్యవస్థను తీసుకొచ్చి బలమైన ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయడంతో రేషన్ కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రజల ఆకాంక్షల మేరకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ఎండీయూ స్థానే రేషన్ షాపులను పునఃప్రారంభించారు.. భవిష్యత్‌లో వాటిని మినీ మాల్స్‌గా చేసేందుకు ప్రభుత్వం యోచిస్తోంది' అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆదివారం ఆయన కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం వలసపాకలలో సూరంపూడి కిషోర్‌కు చెందిన 56వ నెంబరు రేషన్ దుకాణాన్ని ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, పౌరసరఫరాల శాఖ కమిషనరు సౌరవ్‌గౌర్, జేసీ రాహుల్ మీనాలతో కలిసి నాదెండ్ల ప్రారంభించారు. వాసంశెట్టి గోపాల్ అనే వృద్ధుడి ఇంటికెళ్లి 20 కిలోల బియ్యం, పంచదార, నిత్యావసరాలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే నానాజీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. బియ్యంతో పాటు పంచదార, కందిపప్పు, రాగులు, మిల్లెట్లు, సజ్జలు, జొన్నలు, కొర్రలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, తహసీల్దారు కుమారి, ఎంపీడీవో పి.సతీష్, మాజీ మంత్రి రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, కటకంశెట్టి ప్రభాకర్ (బాబీ), నులుకుర్తి వెంకటేశ్వరరావు, జీని శ్రీనివాస్, కరెడ్ల గోవిందు, జిల్లా రేషన్ డీలర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ కోటిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీలేరు నదిలో చిక్కుకున్న యువకులు

» రక్షించిన పోలీసులు, మోతుగూడెం ఎంపీటీసీ బృందం

» పొల్లూరు జల విద్యుత్ కేంద్రంలో గంటపాటు ఉత్పత్తి నిలుపుదల



నదిలో చిక్కుకున్న యువకులను రక్షించిన ఎస్‌ఐ, ఎంపీటీసీ బృందం

మోతుగూడెం, జూన్ 1(ఆంధ్రజ్యోతి): సీలేరు నదీ ప్రవాహంలో చిక్కుకున్న యువకులను ఎంపీటీసీ బృందం రక్షించింది. హైదరాబాద్, సామర్లకోట నుంచి ఆదివారం వచ్చిన ఆరుగురు యువకులు అల్లూరి జిల్లా చింతూరు మండలం మోతుగూడెం సమీపంలోని దారాలమ్మ పిక్నిక్ స్పాట్ వద్ద స్నానాలకు దిగారు. కేరింతలు కొడుతున్నారు. ఈ క్రమంలో విజయవాడ విద్యుత్ సౌధ లోడ్ డిస్పాచ్ కేంద్రం ఆదేశాల మేరకు పొల్లూరు జల విద్యుత్‌కేంద్రంలోని జెన్‌కో ఉన్నతాధికారులు రెండు యూనిట్లు ద్వారా విద్యుదుత్పత్తి ప్రారంభించారు. దీంతో ఒక్కసారిగా సీలేరు నది ప్రవాహం పెరగడంతో ఆరుగురు యువకులు రాళ్లపైకి చేరి రక్షించమని ఆర్తనాదాలు చేశారు. సమాచారం తెలుసుకున్న ఎస్‌ఐ ఎస్‌కే సాదిక్ తన సిబ్బందితో, ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు స్థానిక ఈతగాళ్లతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నీటిప్రవాహం ఎక్కువగా ఉండటంతో ఎస్‌ఐ సాదిక్.. ఏపీ జెన్‌కో ఉన్నతాధికారులకు ఫోన్ చేసి ప్రవాహంలో చిక్కుకున్న యువకుల గురించి తెలియజేసి, జల విద్యుదుత్పత్తిని కొంత సమయం ఆపమని కోరగా, వారు విజయవాడ విద్యుత్ సౌధ అధికారులకు తెలియజేసి గంటపాటు విద్యుదుత్పత్తి నిలిపివేశారు. దీంతో పెద్దా తాళ్లతో ఆరుగురు యువకులను సురక్షితంగా ఒడ్డుకు తీసుకువచ్చారు. వారు ఎస్‌ఐ, ఎంపీటీసీ బృందాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ పర్యాటకులు ఎవరూ సీలేరు నదిలో స్నానాలకు దిగరాదన్నారు.

టీడీపీ, జనసేన పోటాపోటీ నినాదాలు

పిఠాపురంలో స్వల్పతోపులాట, ఉద్రిక్తత



పిఠాపురం, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో టీడీపీ, జనసేన పోటాపోటీ నినాదాలు, స్వల్పతోపులాటలతో ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. ఆదివారం సాయంత్రం ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. వీరు పోటాపోటీగా నినాదాలు చేసుకున్నారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ముందుగానే స్టేజీ పైకి చేరుకోగా, మంత్రి నాదెండ్ల మనోహర్, ఇతర జనసేన నేతలు చేరుకుంటున్న సమయంలో ఈ నినాదాలు మరింత హోరెత్తాయి. ఒకానొక సమయంలో రెండు పార్టీల కార్యకర్తలు, నాయకులు పరస్పరం తోసుకున్నారు. అందరు సంయనం పాటించాలంటూ మంత్రి నాదెండ్ల ఒక సమయంలో చేతులు జోడించి వేడుకున్నారు. నాయకుల ప్రసంగాల సమయంలో మరింతగా నినాదాలతో హోరెత్తించారు. ఈ పరిస్థితి కూటమి నాయకులకు ఇబ్బందికరంగా మారింది. నినాదాల హోరు, తోపులాట జరిగిన నేపథ్యంలో ఉన్నతాధికారులు అప్రమత్తమై భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. టీడీపీ, జనసేనల మధ్య మరోమారు విభేదాలు బయటపడడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.

3 లక్షల ఎకరాలకు సాగునీరు

» తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ సునీల్‌కుమార్

» కాలువలకు నీరు విడుదల

» గోదావరి మాతకు పూజలు





ధవళేశ్వరం వద్ద కాలువలకు విడుదలవుతున్న సాగునీరు, స్విచ్ ఆన్‌చేసి గేట్లను ఎత్తుతున్న ప్రాజెక్టు కమిటీ చైర్మన్

ధవళేశ్వరం, జూన్ 1(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్‌లో తూర్పు డెల్టాలో 3లక్షల ఎకరాలకు సాగునీటిని సక్రమంగా అందించనున్నామని తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ సునీల్‌కుమార్ అన్నారు. రబీ సీజన్ అనంతరం మూసివేసిన డెల్టా కాలువలకు ఆదివారం ఉదయం సాగునీటిని విడుదల చేశారు. ధవళేశ్వరంలోని తూర్పుడెల్టా హెడ్ స్లూయిస్ వద్ద సర్కిల్ ఇన్‌చార్జి ఎస్ఈ బత్తుల వెంకటస్వామి, తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మురాలశెట్టి సునీల్‌కుమార్, ఈఈ వీవీ రామకృష్ణ గోదావరి మాతకు పూజలు నిర్వహించి చీర, జాకెట్, పసుపు, కుంకుమ, పూలు, పండ్లను గోదావరి మాతకు సమర్పించారు. అనంతరం గేట్లకు స్విచ్ ఆన్‌చేసి హెడ్ స్లూయిస్‌లోని నాలుగు గేట్ల ద్వారా కాలువలకు నీటిని విడుదల చేశారు. ఈఈ మాట్లాడుతూ పంట తుఫాన్‌ల బారిన పడకుండా ఉండడానికి జూన్ 1వ తేదీనే కాలువలకు సాగునీటిని విడుదల చేస్తున్నామని, రైతులు సకాలంలో పంట సాగు చేసి తుఫానుల బారిన పడకుండా కాపాడుకోవాలన్నారు. తూర్పుడెల్టా పరిధిలో రూ.6.10 కోట్లతో 159 పనులు చేపట్టామని, పనులన్నీ వివిధ దశల్లో ఉన్నాయని త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. అంతకుముందు ఇన్‌చార్జి ఎస్ఈ బత్తుల వెంకటస్వామి, సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్.. బొబ్బర్లంకలోని సెంట్రల్ డెల్టా హెడ్ స్లూయిజ్ వద్ద గోదావరమ్మకు పూజలు చేసి సాగునీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో తూర్పుడెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి, మండపేట డీసీ పీవీ సుబ్బారెడ్డి, డీఈలు ఆనంద్‌బాబు, రమేష్, ఆనంద్‌కుమార్, ఏఈలు రాధాకృష్ణ, అద్దంకి సాయిరాం, ఇరిగేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ డెల్టా కాలువలకు..

నిడదవోలు, జూన్ 1(ఆంధ్రజ్యోతి): నిడదవోలు మండలం విజ్జేశ్వరం వద్ద ఉన్న హెడ్ స్లూయిజ్‌కు ఆదివారం గోదావరి హెడ్ వర్క్స్ ఇన్‌చార్జి ఎస్ఈ వెంకటస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదావరి మాతకు పువ్వులు, చీర, రవిక, పండ్లు సమర్పించి హారతులిచ్చి హెడ్ స్లూయిజ్ స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ముందుగా 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి అనంతరం సాయంత్రానికి మరో 300 క్యూసెక్కులకు పెంచి 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అనంతరం ప్రాజెక్ట్ కమిటి చైర్మన్ కృష్ణంరాజు మాట్లాడుతూ రైతాంగానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పంటలకు నీరందిస్తామన్నారు. ఇప్పటికే కాలువలకు సంబంధించి పూడికతీత పనులు పూర్తయ్యాయన్నారు. కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఈఈ సుబ్రహ్మణ్యేశ్వరరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోలీస్ కానిస్టేబుల్స్ రాత పరీక్ష



సూరంపాలెం ఆదిత్య కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ బిందుమాధవ్

కాకినాడ క్రైం, జూన్ 1(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లావ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్స్ మెయిన్స్ రాత పరీక్ష ప్రశాంతంగా జరిగింది. కాకినాడలో ఐడియల్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ, మోహన్ కాలేజ్, గవర్నమెంట్ ఐటీఐ, పీఎస్ లక్ష్మి డిగ్రీ కళాశాల, గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలల్లో ఉదయం 10గంటలకు ప్రారంభమైన పరీక్ష మధ్యాహ్నం 1గంటకు ముగిసింది. మొత్తం 12 సెంటర్లలో 6,302 మంది అభ్యర్థులకు 6,021 మంది హాజరైనట్టు జేఎన్టీయూ ప్రొఫెసర్, పరీక్షల కన్వీనర్ సాయిబాబా వెల్లడించారు. తొలుత అన్ని పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను ఎస్పీ బిందుమాధవ్ పర్యవేక్షించారు.పూర్తి పారదర్శకతతో నిర్వహించామని ఆయన చెప్పారు.

చిరంజీవినీ కుమారి మృతికి

కవి సంధ్య సంతాపం

యానాం/కార్పొరేషన్ (కాకినాడ), జూన్ 1 (ఆంధ్రజ్యోతి): కాకినాడకు చెందిన ప్రముఖ విద్యావేత్త, తూర్పుగోదావరి జిల్లా రచయితల సంఘం అధ్యక్షురాలు, ఐడియల్ కళాశాలల కరస్పాండెంట్, అభ్యుదయ రచయిత్రి డాక్టర్ పి.చిరంజీవినీకుమారి మృతికి 'కవి సంధ్య' సంపాదకుడు డాక్టర్ శిఖామణి సంతాపం తెలిపారు. తాను పీఆర్ కాలేజీలో డిగ్రీ చదివే రోజుల నుంచి కవిసంధ్య పత్రిక వరకు ఆమె అందించిన ప్రోత్సాహం మరువలేనిదన్నారు. గత ఏడాది కథా సదస్సు నిర్వహించారన్నారు.మేలో యానాంలో కవి సంధ్య ఆధ్వర్యంలో నిర్వహించిన దాట్ల అభినందన సభలో ఆమె ఉత్సాహంగా పాల్గొన్నారని గుర్తుచేశారు.

అన్నవరం దేవస్థానంలో ఇద్దరు ఉద్యోగుల

తాత్కాలిక తొలగింపు

అన్నవరం, జూన్ 1(ఆంధ్రజ్యోతి): అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం సీఆర్వో విభాగంలో పనిచేస్తోన్న కాంట్రాక్ట్ ఉద్యోగులు అల్లు కలికేశ్వరరావు, బండారు శ్రీనివాస్‌లను తాత్కాలికంగా తొలగిస్తూ ఈవో వీర్ల సుబ్బారావు ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. శనివారం రాత్రి దేవస్థానంలో గదులు ఖాళీగా ఉన్నా భక్తులకు కేటాయించని విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో ఈవో ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. గదులు ఖాళీగా ఉన్నా ఎందుకు కేటాయించలేదని వారిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం కాంట్రాక్ట్ ఉద్యోగులు కలికేశ్వరరావు, శ్రీనివాస్‌లను తాత్కాలికంగా తొలగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. గదులను భక్తులకు కేటాయించకుండా ఖాళీగా ఉంచితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సత్యదేవుడికి 12 గ్రాముల బంగారం..

సత్యదేవుడికి ఆదివారం ఒకదాత 12గ్రాముల బంగారు ముద్దను విరాళంగా సమర్పించారు. ఆముదాలవలసకు చెందిన బస్వా కాశీబాబు సోదరులు వీటిని ఆలయ ఈవో సుబ్బారావుకు అందజేయగా దాతను వారు అభినందించి స్వామివారి ప్రత్యేక దర్శనం, ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పీఆర్వో కృష్ణారావు, సూపరింటెండెంట్‌లు అనకాపల్లి ప్రసాద్, యనమల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

పెద్దాపురం, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): పనిచేస్తూ ప్రమాదానికి గురైన పెయింటింగ్ వర్కర్ దువ్వా వీరబాబు కుటుంబానికి పాండవగిరి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో రూ.33వేలు సమీకరించారు. యూనియన్ అధ్యక్షుడు వడ్డి సత్యనారాయణ, కార్యదర్శి యాసలపు రమేష్, కోశాధికారి కరణం ప్రసాదరావు, శెట్టి రాజు, ఆర్.చంద్రశేఖర్ కమిటీ తరఫున సాయాన్ని ఆదివారం అందజేశారు.



వృద్ధురాలికి పింఛను సొమ్ము అందజేస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప

వృద్ధురాలి దత్తత

సామర్లకోట, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హుస్సేన్‌పురంలో ఆదివారం పర్యటించిన ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పుప్పాల వెంకయ్యమ్మ అనే వృద్ధురాలికి పింఛను సొమ్ము అందజేశారు. పీ4 జీరో పావర్టీ స్కీంలో భాగంగా ఆమెను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారు. వెంకయ్యమ్మ కుటుంబాన్ని ఆర్థికంగా, సామాజికంగా అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చల్లా బుజ్జి, కోట అప్పారావు, మార్ని సూర్యారావు, పలివెల చంద్రశేఖర్, మార్ని వీర్రాజు, గుమ్మళ్ళ రామకృష్ణ, మురిరెడ్డి శ్రీరాములు, తలారి శ్రీను, ఊబా అనిల్, తోటకూర శ్రీనువాసు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సామర్లకోట, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్లలో ట్రీ కటింగ్ కారణంగా సోమవారం ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజనీరు ఏపీఎస్డీఎస్ ప్రభాకర్ తెలిపారు. వెంకటకృష్ణరాయపురం, ఉండూరు ఇండస్ట్రీస్ ప్రాంతాలకు సరఫరా ఉండదని చెప్పారు.



పెద్దాపురంలో నిత్యావసరాలు అందజేస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప



కాకినాడ రూరల్‌లో రేషన్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి దంపతులు



కరప మండలం వేళంగిలో రేషన్ పంపిణీ చేస్తున్న కూటమి నాయకులు

రేషన్ డిపోల పునః ప్రారంభం

కాకినాడ సిటీ, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాల పంపిణీని సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు 34వ డివిజన్ బ్యాంకుపేట వద్ద ఆదివారం ప్రారంభించారు. కాకినాడ అర్బన్ తహసీల్దారు వి. జితేంద్ర, బీజేపీ జిల్లా నేత యెనిమిరెడ్డి మాల కొండయ్య, టీడీపీ నగర శాఖ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, కూటమి నాయకులు పొంగా బుజ్జి, బంగారు సూర్యావతి, మనోహర్ గుప్త, ఎంఏ తాజుద్దీన్, అమలకంటి బలరామ్, రెడ్నం సత్తిబాబు, బచ్చు కృష్ణ, కోడూరి పెద్ద, దొడ్డి వీరేంద్ర, మేడిశెట్టి చిన్ని, గాది శివ, రేషన్ డీలర్ కుంచం కృష్ణ, నగరంలోని పలువురు డీలర్లు పాల్గొన్నారు. 36వ డివిజన్‌లో 30వ నెంబరు రేషన్ షాపు వద్దకు వచ్చిన బియ్యం కార్డుదారులకు డివిజన్ ఇన్‌చార్జి నల్లూరి శ్రీనివాస్, తులసి బటర్ మిల్క్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీనివాస్ పిండిప్రోలు వారి వీధిలోని 34వ నెంబరు షాపు వద్ద రేషన్ పంపిణీని ప్రారంభించారు.

కలెక్టరేట్ (కాకినాడ) (ఆంధ్రజ్యోతి): నగరంలోని గాంధీనగర్ 41వ డివిజన్‌లోని 109 నెంబరు రేషన్ షాపులో నిత్యావసరాలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బీజేపీ నాయకుడు గోడి వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు సింగ్, గౌతు చిన్న, శేఖర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సర్పవరం జంక్షన్ (ఆంధ్రజ్యోతి): కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట, వలసపాకల, వాకలపూడి, పెనుమర్తిలతో పాటు పలు డివిజన్లలో రేషన్ దుకాణాలను మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, టీడీపీ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి ప్రారంభించి లబ్ధిదారులకు సరుకులు పంపిణీ చేశారు. తిమ్మాపురంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కాళ్ల ధనరాజు, జనసేన గ్రామ అధ్యక్షుడు మాదారపు, తాతాజీ, సంపర ఏఎంసీ మాజీ చైర్మన్ కర్రి వెంకట్రాజు, 1వ డివిజన్‌లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, రమణయ్యపేటలో బీజేపీ కాకినాడ పార్లమెంటరీ కో-ఆర్డినేటర్ రంబాల వెంకటేశ్వరరావు రేషన్ షాపులను ప్రారంభించారు.

కరప (ఆంధ్రజ్యోతి): మండలవ్యాప్తంగా రేషన్ షాపులకు మామిడితోరణాలు కట్టి లబ్ధిదారులకు నిత్యావసరాలను నిర్విరామంగా అందజేశారు. కూటమి నాయకులు మాట్లాడుతూ రేషన్ కాదంటే నగదు తీసుకునే సౌలభ్యం కూడా ఉంటుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు దేవు వెంకన్న, జనసేన మండల శాఖ అధ్యక్షుడు బండారు మురళి, కూటమి నాయకులు చుండ్రు వెంకన్నరావు, డాక్టర్ బొండా సూర్యారావు, బోగిరెడ్డి కొండబాబు, బోగిరెడ్డి గంగాధర్, యిళ్ల ఆదేశ్, గరగ జెమ్మీ, యాళ్ల పండు, వెలుగుల లచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మిరపకాయల వీధిలో రేషన్ పంపిణీని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించారు. ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి, తహసీల్దారు సీహెచ్ వెంకటలక్ష్మి, కూటమి నేతలు రాజా సూరిబాబురాజు, తుమ్మల పద్మజ తదితరులు పాల్గొన్నారు. కట్టమూరులో రేషన్ షాపును బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ప్రారంభించారు. మేడిద శ్రీనివాస్, గుత్తుల సూర్యవతి శ్రీనివాస్, అడపా గంగాధర్, దిబ్బిడి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోట (ఆంధ్రజ్యోతి): మండలంలోని హుస్సేన్‌పురంలో రేషన్ సరుకుల పంపిణీని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించారు. గుమ్మళ్ళ రామకృష్ణ, తోటకూర శ్రీనివాసు, చల్లా బుజ్జి, కోట అప్పారావు, మారిన సూర్యారావు, ఊబా అనిల్, పలివెల చంద్రశేఖర్, మురిరెడ్డి శ్రీరాములు, తలారి శ్రీను, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాజులూరు (కరప) (ఆంధ్రజ్యోతి): కాజులూరు మండలం గొల్లపాలెంలో ఆదివారం రేషన్ సరుకుల పంపిణీని మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం ప్రారంభించారు. తహసీల్దారు రవీంద్రనాథ్ ఠాగూర్, సర్పంచ్ మౌనిక, కూటమి నాయకులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

గొల్లప్రోలు (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలులోని 5, 8 రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీని తహసీల్దారు సత్యనారాయణ ప్రారంభించారు. టీడీపీ, జనసేన, కూటమి నాయకులు పాల్గొన్నారు.

తాళ్లరేవు (ఆంధ్రజ్యోతి): తాళ్లరేవు మాధవరాయునిపేట రేషన్ షాపులో నిత్యావసరాల పంపిణీని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు. ఎంపీపీ రాయుడు సునీత, టీడీపీ నేతలు టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనారాయణ, కట్టా త్రిమూర్తులు, వాడ్రేవు వీరబాబు, ధూళిపూడి వెంకటరమణ, డీలర్ల సంఘం అధ్యక్షుడు అందే కాశీరాజు, తహసీల్దారు త్రినాధరావు, ఎంపీడీవో సూర్యనారాయణ, డిప్యూటీ తహసీల్దారు సూరిబాబు, అంగన్వాడీలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తపల్లి (ఆంధ్రజ్యోతి): మండలంలోని కుతుకుడుమిల్లి, వాకతిప్ప గ్రామాల్లో రేషన్ షాపులను జనసేన నాయకుడు, కాకినాడ జీజీహెచ్ డైరెక్టర్ రావు అక్షయ్ ప్రారంభించారు. వీఆర్వో శేషగిరిరావు, టీడీపీ నాయకులు రెడ్నం దొరబాబు, మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కర్రి పాపారావు పాల్గొన్నారు.



కాకినాడ 34వ డివిజన్‌లో రేషన్ సరుకులు అందజేస్తున్న ఎమ్మెల్యే కొండబాబు



కొత్తపల్లి మండలం కుతుకుడుమిల్లిలో రేషన్ సరుకుల పంపిణీని ప్రారంభిస్తున్న కాకినాడ జీజీహెచ్ డైరెక్టర్ అక్షయ్



కాజులూరు మండలం గొల్లపాలెంలో రేషన్ సరుకులు అందిస్తున్న మంత్రి సుభాష్ తండ్రి సత్యం



కాకినాడ 30వ డివిజన్‌లో రేషన్ షాపు వద్ద లబ్ధిదారులకు బటర్ మిల్క్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత శ్రీనివాస్

ఘనంగా జమ్మలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ



సామర్లకోట, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బోయినపూడిలో నూతనంగా నిర్మించిన జమ్మలమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ ఆదివారం ఘనంగా జరిగింది. వందలాది మంది గ్రామస్థుల సమక్షంలో పూజలు జరిపారు. అంతకు ముందు గ్రామంలో పెద్ద ఎత్తున సంబరం నిర్వహించారు. మహాన్నదానంలో సుమారు మూడు వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.

ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

పిఠాపురం, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పెద్ద బజారులో రూ.1.10 కోట్లతో సకలేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో శాసనమండలి ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎస్ఎన్ వర్మ, పెండెం దొరబాబు, జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, కలెక్టర్ సగిలి షాన్‌మోహన్, పాడా పీడీ చైత్రవర్షిణి తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి మనోహర్. చిత్రంలో ఎమ్మెల్యే నానాజీ



పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గంతో మంత్రి నాదెండ్ల, మాజీ ఎమ్మెల్యే వర్మ

రైతులు, ప్రజలకు అండగా నిలుద్దాం: మంత్రి నాదెండ్ల

పిఠాపురం, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు ఒకే మాటపై నిలబడి రైతులు, ప్రజలకు అన్ని విషయాల్లో అండగా నిలుద్దామని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవం మంత్రి నాదెండ్ల, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గండి కొండలరావు, ఇతర కూటమి నేతల సమక్షంలో ఆదివారం సాయంత్రం జరిగింది. చైర్మన్‌గా వాకపల్లి దేవి, వైస్ చైర్మన్‌గా గాది రాజుబాబు, సభ్యులుగా దాట్ల వెంకట సూర్యనారాయణరాజు, దూళ్ల సీతారామయ్య, సైతన సత్యవేణి, కేతినీడి గౌరీనాగలక్ష్మి, కొల్లు గుర్రయ్య, నరాల అరుణకుమారి, పెదిరెడ్ల కనకలక్ష్మి, రొంగల జయదీప్, సాలా మంగాదేవి, ఉమ్మిడి అమలేశ్వరి, బస్వా సోమరాజు, కందా నాగేశ్వరరావు, నూతాటి ప్రకాష్, వ్యవసాయ శాఖ పిఠాపురం అసిస్టెంట్ డైరెక్టర్ పి.స్వాతి, పిఠాపురం అర్బన్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ చెల్లుబోయిన ప్రమీల, నరసింగపురం సర్పంచ్ దెయ్యాల నాగేశ్వరరావు, జిల్లా అగ్రిట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారిలతో మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకుడు పి.రాఘవేంద్రకుమార్ ప్రమాణం చేయించారు. శాసనమండలి విప్ పిడుగు హరిప్రసాద్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు పాల్గొన్నారు.

జగ్గయ్యచెరువు కాలనీలో రేషన్ షాపులు

తక్షణం ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశం

పిఠాపురం, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జగ్గయ్యచెరువు కాలనీలో 5,600 కుటుంబాలు నివసిస్తున్నాయని, 2,500కు పైగా కార్డుదారులున్నా ఒక చౌక ధరల దుకాణం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ బాలిపల్లి రాంబాబు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తెలిపారు. ఆదివారం పిఠాపురం వచ్చిన మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి వారు ఈ విషయాన్ని తీసుకువెళ్లి వినతిపత్రం అందజేశారు. సరుకులు తెచ్చుకోవడానికి మూడు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తోందన్నారు. దీనిపై మంత్రి స్పందించి తక్షణం జగ్గయ్యచెరువు కాలనీలో రేషన్ షాపులు ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్‌మీనాను ఆదేశించారు.



జై కాపుసేన జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న నాయకులు

'పేద కాపులకు విద్య, ఉద్యోగాల్లో 5శాతం రిజర్వేషన్ కల్పించాలి'

కాకినాడ సిటీ, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం పేద కాపులకు విద్య, ఉద్యోగాల్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని జై కాపుసేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బీఎస్ఎస్ ప్రకాశం (చినబాబు), రాష్ట్ర అధ్యక్షుడు బెల్లంకొండ వెంకన్నబాబు డిమాండ్ చేశారు. ఆదివారం వెంకీ రెసిడెన్సీ కాన్ఫరెన్స్ హాలులో జై కాపుసేన జిల్లా కార్యవర్గ సమావేశం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బసవా ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కాపు సంఘం సీనియర్ నేత బసవా ప్రభాకరరావును శాలువాతో సత్కరించి జ్ఞాపిక బహూకరించారు. సమావేశంలో నాయకులు గళ్ల రామాంజనేయులు, కూనసాని నాగబాబు, తిక్కా శేషుబాబు, పోలిశెట్టి బాబులు, గోపిశెట్టి నాగరాజు, గుగ్గిలపు విజయలక్ష్మి, తిక్కా సరస్వతి, కంపిపేట గోపాలకృష్ణ, బసవా శ్రీనివాసరావు, నూతి శ్రీనివాసరావు, మేడిద శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

'శిక్షణతో ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకుందాం'

పిఠాపురం, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకుందామని పిఠాపురంలో ఆదివారం జరిగిన ఎలక్ట్రికల్ రీవైండింగ్, ప్లంబింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో నిర్ణయించారు. సంఘ అధ్యక్షుడు వియ్యపు రామన్నరాజు మాట్లాడుతూ ప్రతి కార్మికుడు వెల్ఫేర్ బోర్డులో పేరు నమోదు చేయించుకుని సంక్షేమ పథకాలు పొందాలని సూచించారు. సంఘ ప్రధాన కార్యదర్శి బండారు నాగశ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సూరవరపు గణేష్, కోశాధికారి వేల్పుల బుజ్జి, సత్యశ్రీనివాస్, రాయుడు పాపారావు, కోటా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

వీసీసీ విజేత 'డైనమిక్ బాయ్స్'

కరప, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): వలసపాకల క్రికెట్ కార్నివాల్ (వీసీసీ) సీజన్-4 విజేతగా డైనమిక్ బాయ్స్ జట్టు నిలిచింది. ఆదివారం స్థానిక క్రీడా మైదానం ఆవరణలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో డైనమిక్ బాయ్స్ జట్టు ఎక్స్‌పీరియన్స్ లెజెండ్స్ జట్టుపై గెలిపొందింది. విజేత జట్టుకు ట్రోఫీని మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, సానా సతీష్‌బాబు ఫౌండేషన్ చైర్మన్, హరీష్ స్పోర్ట్స్ అధినేత తలాటం హరీష్ అందజేశారు. వలసపాకల, కరప సర్పంచ్‌లు వాసంశెట్టి రామారావు, సాదే ఆశాజ్యోతి కుమార్, వాకాడ మాజీ ఉప సర్పంచ్ దూడల నారాయుడు తదితరులు పాల్గొన్నారు.



డైనమిక్స్ బాయ్స్ జట్టు క్రీడాకారులకు ట్రోఫీ అందిస్తున్న దృశ్యం

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కరప, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): కరప హైస్కూలు 1985-86 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం కుటుంబసమేతంగా ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో కలిసి ఉత్సాహంగా గడిపారు. అప్పటి గురువులను సాదరంగా ఆహ్వానించి సముచిత రీతిలో గౌరవించారు. పరిచయ కార్యక్రమం ద్వారా ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుని, ప్రస్తుతం వారు చేస్తున్న ఉద్యోగ, వ్యాపారాలపై చర్చించుకున్నారు. మరణించిన సహచరులకు నివాళులర్పించారు. బ్యాచ్ తరఫున పాఠశాల అభి వృద్ధికి అవసరమైన నిధులు సేకరించాలని తీర్మానించారు. పూర్వ విద్యార్థుల సంఘం సభ్యుడు రెడ్డిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

సర్పవరం జంక్షన్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రూరల్ సూర్యారావుపేట లైట్‌హౌస్ సమీపంలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. శిల్పారామం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోహన్‌తేజ ఆధ్వర్యంలో రామచంద్రపురానికి చెందిన లలితా నృత్య నికేతన్ నిర్వాహకురాలు వర్ధినీడి లలితా నాయుడు ఆధ్వర్యంలో 60 మంది విద్యార్థుల నాట్యం ఆహుతులను అలరించింది. కూచిపూడి సమ్మర్ కోచింగ్ పూర్తి చేసుకుని నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.



'పిఠాపురాన్ని అభివృద్ధిలో మోడల్‌గా తీర్చిదిద్దుతాం'

పిఠాపురం/పిఠాపురం రూరల్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. పిఠాపురం మండలం కుమారపురంలోని గోకులం గ్రాండ్‌లో ఆదివారం సాయంత్రం ఆ పార్టీ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాదెండ్ల మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మోడల్‌గా తీర్చిదిద్ది సమస్యల రహితంగా చేయాలన్నదే పవన్‌కల్యాణ్ లక్ష్యమని, ఆయన ఎక్కడ ఉన్నా ప్రజల కోసమే ఆలోచిస్తూ ఉంటారన్నారు. పిఠాపురంలో రోడ్లు, పారిశుధ్య సమస్యపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి వార్డు, ప్రతి గ్రామంలో ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. శాసనమండలి ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని కార్యకర్తల సామాజిక, ఆర్థిక స్థితిగతులు తెలుసుకుని వారికి అండగా నిలవాలని పవన్‌కల్యాణ్ నిరంతరం తపిస్తూ ఉంటారన్నారు. జనసేన రాష్ట్ర కమిటీ ఏర్పాటు పూర్తి కాగానే పిఠాపురం నియోజకవర్గ కమిటీలు ప్రకటిస్తామన్నారు. కేంద్ర కార్యాలయం భవన నిర్మాణం పూర్తయిన వెంటనే తొలి సమావేశం పిఠాపురం నాయకులు, కార్యకర్తలతోనే ఉంటుందని చెప్పారు. జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, వీర మహిళ రీజనల్ కో-ఆర్డినేటర్ చల్లా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి హాని'

కార్పొరేషన్ (కాకినాడ), జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో సమీపంలో గల రైతుబజారు సెంటర్లో ఆదివారం కళాజాత నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకంతో తెలియకుండానే కాలుష్య ఉచ్చుల్లో చిక్కుకుపోతున్నారని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. జూట్, గుడ్డ, నార, కాగితపు సంచులు వాడాలని ప్రజలకు అర్థమయ్యే రీతిలో విభూతి బ్రదర్స్ హాస్య సన్నివేశాలతో, ఆటపాటలతో అవగాహన కల్పించారు.

సామర్లకోట (ఆంధ్రజ్యోతి): పర్యావరణానికి ఎంతో హాని కలిగించే ప్లాస్టిక్ వినియోగం నిరోధంపై ప్రజల్లో చైతన్యం రావాలని కళాజాతా ప్రదర్శన ద్వారా తెలియజెప్పారు. కాలుష్య నియంత్రణ మండలి సౌజన్యంతో కుమార రామభీమేశ్వరాలయం ఎదురుగా ఆదివారం సాయంత్రం కళాకారులు విభూతి భాగ్యశ్రీ, విభూతి రామ్‌ప్రసాద్, వీరనాల బాలాజీ తమ ప్రదర్శనతో విశేషంగా ఆకట్టుకున్నారు.

దుర్గమ్మ ఆలయంలో భక్తుల పూజలు

గండేపల్లి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): మురారి గ్రామ శివారులో కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా వెలసిన దుర్గమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. వేసవి సెలవులు కావడంతో సుదూర ప్రాంతాల నుంచి వాహనాల్లో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో కుటుంబసమేతంగా సహపంక్తి భోజనాలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక



చింతూరు మండలం చట్టిలో రేషన్ సరుకుల పంపిణీని ప్రారంభిస్తున్న ఐటీడీఏ పీవో అపూర్వభరత్

రేషన్ షాపుల్లోనే నిత్యావసరాలు

పంపిణీని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

చింతూరు, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): డీఆర్ డిపోల ద్వారా సరఫరా చేస్తున్న రేషన్‌ను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వభరత్ కోరారు. ఆదివారం ఆయన చట్టిలో డీఆర్ డిపోను ప్రారంభించారు. ప్రతి నెలా ఒకటి నుంచి 15వ తేదీ వరకు రేషన్ సరఫరా చేస్తామన్నారు. 65 ఏళ్లు దాటిన వృద్ధులకు, దివ్యాంగులకు నేరుగా ఇంటికే వెళ్లి నిత్యావసరాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భద్రమ్మ, తహసీల్దారు చిరంజీవి, జీసీసీ మేనేజరు సుబ్రహ్మణ్యం, సేల్స్‌మెన్ మధుబాబు, వీఆర్వో సుజాత తదితరులు పాల్గొన్నారు. ఎస్టీ కాలనీ, ఎర్రంపేటల్లో రేషన్ దుకాణాలను టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు డీవీఎస్ రమణారెడ్డి ప్రారంభించారు. టీడీపీ నాయకులు ఓబిళ్లనేని నర్సింహారావు చౌదరి, పొదిలి రామారావు, వాస శ్రీరామమూర్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడెం (ఆంధ్రజ్యోతి): మోతుగూడెంలోని రేషన్ దుకాణాల్లో సరుకుల పంపిణీని సర్పంచ్ ఆకేటి సీత, ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సుశీల, వార్డు సభ్యులు ఓలయ్య దేవుడు, వీఆర్వో వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. రేషన్ డీలర్లు కొట్టు ప్రేమ్‌కుమార్, శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం (ఆంధ్రజ్యోతి): ఇందుకూరుపేట, శరభవరం, దేవారం, ఇందుకూరు, ఇందుకూరు-1 ఆర్అండ్ఆర్ కాలనీల్లో రేషన్ డిపోలను తహసీల్దారు సత్యనారాయణ, టీడీపీ మండల కన్వీనర్ ఎం.వెంకటేశ్వరరావు, దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజామణి ప్రారంభించారు. కూటమి నాయకులు మాగాపు బాబూరావు, ముచ్చు వీరవెంకటసత్యనారాయణ, లంక హరిశ్చంద్రుడు, గేదల పెదసుబ్బారావు పాల్గొన్నారు.

ఎటపాక (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేషన్ దుకాణాలను తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, అరకు పార్లమెంటరీ కార్యదర్శి ముప్పా శ్రీనివాస్ ప్రారంభించారు. ఎటపాక, తోటపల్లి, గన్నవరం, నెల్లిపాక, గౌరిదేవిపేట, నందిగామల్లో నిత్యావసరాలు, బియ్యం పంపిణీ చేశారు. పలు గ్రామాల్లో రేషన్ షాపులను తహసీల్దారు కారం సుబ్బారావు రేషన్ దుకాణాలను పునః ప్రారంభించారు. టీడీపీ నాయకులు పాటి చలపతి, పూరేటి వెంకటేశ్వరరావు, ములిశెట్టి శ్రీమన్నారాయణ, దానే రాజు, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మారాసు గంగాధర్, బండారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉలెంపాడు, దాలిపాడు, చవిటిదిబ్బలు, వై.రామవరం డీఆర్ డిపోల్లో రేషన్ సరుకుల పంపిణీని తహసీల్దారు వేణుగోపాల్ ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి సతీష్, తెలుగు మహిళ అధ్యక్షురాలు రామలక్ష్మి, వీఆర్వోలు మంగ, గంగ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సేల్స్ ఉమెన్ రత్నం, టీడీపీ కార్యకర్తలు సుబ్రహ్మణ్యం, కుప్పా శ్రీను, లబ్ధిదారులు పాల్గొన్నారు.



వై.రామవరం మండలం ఉలెంపాడులో...



ఎటపాక మండలం తోటపల్లిలో రేషన్ దుకాణంలో బియ్యం పంపిణీ చేస్తున్న తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు



మోతుగూడెంలో...



దేవీపట్నం మండలం ఇందుకూరుపేటలో...

పోలవరం నిర్వాసితుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం: ఎమ్మెల్యే జ్యోతుల

దేవీపట్నం, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టులో ముంపునకు గురైన దేవీపట్నం, ఇతర గ్రామాల నిర్వాసితులు ఆదివారం గోకవరంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కలిశారు. కృష్ణునిపాలెం ఆర్అండ్ఆర్‌కాలనీలో శ్మశానవాటిక, తాగునీరు, విద్యుద్దీపాలు, డ్రైనేజీ పూడికతీత, దేవీపట్నం ఆర్అండ్ఆర్‌కాలనీ నిర్మాణ పనులు నిలిచిపోయాయని వివరించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోనులో మాట్లాడి సమస్యలపై దృష్టిసారించాలని సూచించారు. నిర్వాసితుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో నిర్వాసితులు గేదల పెదసుబ్బారావు, సిద్దా సత్యనారాయణ, కరిబండి విష్ణు, పాసాల కల్యాణి, కరిబండి అయ్యప్ప, గేద చినసుబ్బారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పాపికొండలకు ఐదు బోట్లలో పర్యాటకులు

దేవీపట్నం, జూన్ 1 (ఆంధ్రజ్యోతి):తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వచ్చిన 306 మంది పర్యాటకులు ఆదివారం పాపికొండలు అందాలను తిలకించేందుకు ఐదు బోట్లలో వెళ్లారు. ముందుగా మాతృశ్రీ గండిపోశమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. పేరంటాపల్లి వెళ్లి సుమారు రెండు గంటల సేపు సందడి చేసి వెనుదిరిగారు.

మాతృశ్రీ గండిపోశమ్మ అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. వేకువజామునే గోదావరిలో స్నానాలు చేసి అమ్మవారికి కుంకుమార్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపి మొక్కులు తీర్చుకున్నారు.



గండిపోశమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు

జనసేన క్రియాశీలక సభ్యత్వాల అందజేత

దేవీపట్నం, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇందుకూరుపేటలో జనసేన క్రియాశీలక సభ్యత్వాలను ఆ పార్టీ సీనియర్ నాయకుడ కట్టమూరు వీరబాబు ఆధ్వర్యంలో దేవీపట్నం మండల శాఖ అధ్యక్షుడు సారపు వెంకటరాయుడు అందజేశారు. దేవీపట్నం మండలంలో అత్యధిక సభ్యత్వాలు నమోదయ్యాయన్నారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు



ఏలేశ్వరం మండలం సిరిపురంలో వృద్ధురాలి ఇంటి వద్ద రేషన్ సరుకులు అందిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ



జగ్గంపేటలో రేషన్ షాపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

రేషన్ పంపిణీ పారదర్శకంగా జరగాలి



ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో వృద్ధురాలి ఇంటికి వద్ద రేషన్ అందిస్తున్న దృశ్యం

ఏలేశ్వరం, జూన్ 1(ఆంధ్రజ్యోతి): రేషన్ పంపిణీ పారదర్శకంగా జరగాలని ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ అన్నారు. ఆదివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పునఃప్రారంభించిన రేషన్ దుకాణాలను ఎమ్మెల్యే సత్యప్రభ మండలంలోని సిరిపురం గ్రామంలో ప్రారంభించారు. వృద్ధులకు, వికలాంగులకు ప్రతీనెలా డీలర్లు ఇంటి వద్దే రేషన్ అందిస్తారన్నారు. గ్రామంలో వృద్ధులకు, వికలాంగులకు ఎమ్మెల్యే స్వయంగా సరుకులు అందించారు.

అక్రమ రవాణాకు స్వస్తి: రేషన్ బియ్యం అక్రమ రవాణాకు స్వస్తి పలికేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని నగర పంచాయతీ చైర్‌పర్సన్ అలమండ సత్యవతి అన్నారు. పట్టణంలో రేషన్ దుకాణల వద్ద సత్యవతి, కౌన్సిలర్ అలమండ చలమయ్య ఆదివారం ప్రజలకు సరుకులు అందించారు. టీడీపీ పట్టణాధ్యక్షుడు మూది నారాయణస్వామి, కౌన్సిలర్ బొదిరెడ్డి గోపి నాలుగో వార్డులో రేషన్ దుకాణం వద్ద ప్రజలకు సరుకులు అందించారు.

తొండంగి, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు అందించి ప్రజలకు మేలు చేకూరుస్తోందని టీడీపీ సీనియర్ నేత యనమల రాజేష్ అన్నారు. ఆదివారం ఆయన తొండంగిలో రేషన్ షాపు ద్వారా నిత్యావసరాల పంపిణీని ప్రారంభించారు. తహశీల్దార్ మురార్జీ, ఎంపీడీవో రాజేశ్వరరావు, దూలం మురళి, బంటుపల్లి అన్వేష్, నేమాల కృష్ణ, మల్లిపాము సత్యనారాయణ, పక్కుర్తి వంశీ తదితరులు పాల్గొన్నారు.

గండేపల్లి, (ఆంధ్రజ్యోతి): రేషన్‌షాపులను రాష్ట్ర ప్రభుత్వం పునః ప్రారంభించడంతో ప్రతీ ఒక్కరికీ సక్రమంగా రేషన్ సరుకులు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని టీడీపీ మండల అధ్యక్షుడు పోతుల మోహనరావు అన్నారు. గండేపల్లిలో రేషన్‌షాపులను పునఃప్రారంభించి లబ్ధిదారులకు రేషన్‌సరుకులు పంపిణీ చేశారు. మల్లేపల్లిలో సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మి ఆధ్వర్యంలో రేషన్‌షాపును ప్రారంభించారు. మండలంలో 31 రేషన్‌షాపులు పునఃప్రారంభించి సరుకులు పంపిణీ చేసినట్లు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు(బాబు), వైస్ ఎంపీపీ కుంచే రాజా, యర్రంశెట్టి బాబ్జి, అడబాల భాస్కరరావు, బొల్లంరెడ్డి రామకృష్ణ, కంటిపూడి సత్యనారాయణ, సుంకవిల్లి రమేష్, లంజిపల్లి రామకృష్ణ, డీలర్ బి.సాయి, కొల్లి త్రిమూర్తులు, వెంపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకత కోసమే ఈవిధానం

శంఖవరం, (ఆంధ్రజ్యోతి): పారదర్శకత కోసమే రేషన్‌షాపుల ద్వారా నిత్యావరాలు అందిస్తున్నట్లు టీడీపీ సీనియర్ నేత పర్వత సురేష్ పేర్కొన్నారు. ఆదివారం శంఖవరంలో తహశీల్దార్ తాతారావుతో కలిసి ప్రజలకు సరుకులు పంపిణీ చేశారు. నెల్లిపూడిలో బద్ది రామారావు, కత్తిపూడిలో వెన్నా శివ తదితరులు సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కీర్తి వెంకటసుభాష్, చింతంనీడి కుమార్, మేకల కృష్ణ, బుర్రా లచ్చబాబు, తెలుగు యువత అధ్యక్షుడు గాబు శివ, గాబు కృష్ణ, కంచిబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల

జగ్గంపేట, (ఆంధ్రజ్యోతి): జగ్గంపేట, కిర్లంపూడి మండలం సోమవరం గ్రామాల్లో రేషన్ దుకాణాల వద్ద సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ప్రతినెలా ఒకటో తేదీ నుంచి 15వరకు ఉదయం 8నుంచి 12గంటల వరకు, సాయంత్రం 4నుంచి రాత్రి 8గంటలకు వరకు రేషన్ సరుకులు అందిస్తారన్నారు. కార్యక్రమంలో జగ్గంపేట తహశీల్దార్ రమేష్, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, అత్తలూరి నాగబాబు, చదరం చంటిబాబు, జీను మణిబాబు, వీరంరెడ్డి కాశిబాబాఉ, జంపనసీతారామచంద్రవర్మ, పాండ్రంగి రాంబాబు,ముండ్రు ఎర్రబాబు, వెంట్రా ప్రగడ రాంపండు, మంచికంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీ

కిర్లంపూడి, (ఆంధ్రజ్యోతి): ప్రజలు ఇబ్బంది లేకుండా రేషన్‌దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తునటు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. సోమవరం గ్రామంలో ఆదివారం డీలర్ మంచికంటి రాణి, శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, జంపన సీతారామచంద్రవర్మ, సర్పంచ్ వీరంరెడ్డి కాశీబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు చదరం చంటిబాబు, గుడాల రాంబాబు, గంగిరెడ్ల దొరబాబు, జట్ల వీరబాబు, కరణం వీరాస్వామి, జ్యోతుల కోటేశ్వరరావు, అర్జంపూడి శ్రీనివాసరావు, కాళ్ల వెంకటేశ్వరరావు, ఆళ్ల బాబులు, డీటీ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

ధర్మవరంలో రేషన్ డిపో ప్రారంభం

ప్రత్తిపాడు, (ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రతీ నెలా ఒకటో తేదీ నుంచి 15వరకు రేషన్ షాపుల వద్ద సరుకులు అందిస్తున్నామని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా చెప్పారు. ధర్మవరంలో సిద్ధపురెడ్డి నాగభూషణం రేషన్ డిపోను ఆదివారం ఎమ్మెల్యే సత్యప్రభ ప్రారంభించారు. పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి, తహసీల్దార్ ఎం.సూర్యప్రభతో కలిసి వృద్ధులు, వికలాంగుల ఇళ్ల వద్దకు వెళ్లి రేషన్ సరుకులు అందజేశారు. ధర్మవరం విచ్చేసిన ఎమ్మెల్యే సత్యప్రభను మహిళలు ఘనస్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు బొల్లు కొండబాబు, దాట్ల అప్పన్నబాబు, మేడిశెట్టి బాబి, యాళ్ల జగదీష్, దాసం శేషారావు, ఊటా వీరబాబు, అమరాది వెంకట్రావు, సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి, దాట్ల కృష్ణబాబు, ఇంధన ఏసుబాబు, ఆర్ఐ గోపాలకృష్ణ, రేషన్‌డీలర్లు ఎస్ఎన్ భూషణం, గొర్ల వీరసాంబమూర్తి, ఎస్.వీరగని లక్ష్మి, కె.జ్యోతి, బి.నాగగన్నిక, తుమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని పలు సమస్యలను మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఐ.ఏసుబాబు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు.



టీడీపీలో చేరిన కార్యకర్తలతో ఎమ్మెల్యే

వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దే రేషన్ సరుకుల పంపిణీ

ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

రౌతులపూడి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): వృద్ధులు, దివ్యాంగులకు రేషన్ సరుకులను ఇంటి వద్దకు వెళ్లి ఇవ్వాలని రేషన్ డీలర్లకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచించారు. ఆదివారం మూలగపూడిలో రేషన్ పంపిణీని ఎమ్మెల్యే ప్రారంభించారు.

100 మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరిక: మూలగపూడి గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు, సర్పంచ్ తమరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో అంకంరెడ్డి సురేష్, అంకంరెడ్డి రాజేష్, మానివేల్లి రమణ, బండి నానీ, ఆర్.రాజశేఖర్‌తో పాటు 100 మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీ చేరారు. వారికి ఎమ్మెల్యే సత్యప్రభ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామంలో సర్పంచ్, ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరినట్టు తెలిపారు. ముందుగా పంచాయతీ ట్రాక్టర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ యామల సురేష్, మాజీ ఎంపీపీ ఇటంశెట్టి సూర్య భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కష్టాలు తొలగిపోయాయి

కోటనందూరు, జూన్ 1(ఆంధ్రజ్యోతి): దివ్యాంగులు, వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటి వద్దే అందిస్తామని టీడీపీ మండల అధ్యక్షుడు గాడి రాజుబాబు అన్నారు. కె.ఎ.మల్లవరంలో రేషన్ సరుకుల పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో పోతల సూరిబాబు, అంకంరెడ్డి రమేష్, డి. చిరంజీవి రాజు, పెంటకోట భాస్కరసత్యనారాయణ, వెలగా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

రౌతులపూడి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): మూలపూడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 2000-01లో చదివిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో కలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. కుటుంబ సభ్యులతో కలిసి సంహపక్తి భోజనాలు చేశారు.



మాట్లాడుతున్న యనమల రామకృష్ణుడు

అన్ని కులాలకు అవకాశం కల్పించాలి

మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు

తుని రూరల్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): అన్ని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ పార్టీ సంస్థాగత కమిటీల ఎంపిక ఉండాలని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు తెలిపారు. పార్టీ కమిటీ ఎంపికకు సంబంధించి ఆదివారం పార్టీ నాయకులు ఆయనతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా యనమల మాట్లాడుతూ టీడీపీ అంటే అన్ని సామాజికవర్గాల సమాహారమని, దీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని కులాలకు పార్టీ కమిటీలో అవకాశం కల్పించాలని ఆదేశించారు. అనంతరం గ్రామస్థాయి సమస్యలపై నాయకులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

గండేపల్లిలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్

గండేపల్లి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆదివారం జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధన సంస్థ కృషి విజ్ఞానం కేంద్రం కలవచర్ల వారితో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ ఎల్‌కే ప్రసాద్, డాక్టర్ మురళీదర్, డాక్టర్ కార్తిరెడ్డి శ్యామల, డాక్టర్ భాష్యం నాగేశ్వరరెడ్డితో కూడిన శాస్త్రీయ బృందం రైతులకు ఈకార్యక్రమంపై వివరించారు. పెద్దాపురం రైతు శిక్షణ కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ మాధవి, గండేపల్లి ఏవో సద్గురుమూర్తి, ఉద్యాన శాఖాధికారిణి లావణ్య హాజరయ్యారు. వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ వినియోగం, సాయిల్ హెల్త్‌కార్డుల ఆధారంగా ఎరువుల వాడకం, నానో ఎరువుల గురించి చర్చించారు. రైతులు సన్న రకం వరిని పండించాలన్నారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలను వివరించారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వరరావుకు ఎన్టీఆర్ స్మారక అవార్డు

జగ్గంపేట, జూన్ 1(ఆంధ్రజ్యోతి): నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా విజయవాడ సిద్ధార్థ కళాశాల కళావేదికపై ఎక్స్‌రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జగ్గంపేటకు చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావుకు ఎన్టీఆర్ స్మారక అవార్డును ప్రముఖ సినీ నటుడు రాజేంద్రప్రసాద్ అందజేశారు. వెంకటేశ్వరరావుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్, సమాచార పౌర సరఫరాల శాఖా మంత్రి గొలుసుపార్థసారధి, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, గద్దె రామ్మోహన్‌రావు, బొండా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యలో మెయిన్స్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ

గండేపల్లి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): సూరంపాలెం ఆదిత్య యూనివర్శిటీలో ఏపీ పోలీస్ కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్ష చివరి రాత పరీక్ష ఆదివారం ఉదయం ప్రశాంతంగా జరిగిందని కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.రమేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆదిత్య యూనివర్శిటీలో 4,447మందికి 4,223మంది హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలను కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్, స్పెషల్ అబ్జర్వర్ జేఎన్‌టీయూకే కాకినాడ ప్రొఫెసర్ డాక్టర్ బి.బాలకృష్ణ పరిశీలించారు. కార్యక్రమంలో పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, జగ్గంపేట సీఐ వైఆర్‌కె శ్రీనివాస్, ప్రత్తిపాడు సీఐ సూర్యఅప్పారావు, గండేపల్లి ఎస్ఐ యువి శివనాగబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



ఫోరెన్సిక్స్ 6వ సంచికను విడుదల చేస్తున్న ఎస్పీ నరసింహకిషోర్, ఆదిత్య చైర్మన్ శేషారెడ్డి

ఆదిత్య ఫోరెన్సిక్స్ మ్యాగ్‌జైన్ 6వ సంచిక విడుదల

గండేపల్లి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): సూరంపాలెం ఆదిత్య ఫోరెన్సిక్ కళాశాల ఫోరెన్సిక్స్ సైన్స్‌పై దృష్టిసారించిన భారతదేశపు మొట్టమొదటి ద్వైమాసిక పత్రిక ఫోరెన్సిక్స్ 6వ సంచికను అధికారికంగా విడుదల చేశారు. ఈకార్యక్రమానికి రాజమండ్రి ఎస్పీ డి.నరసింహకిషోర్, ఆదిత్య విశ్వవిద్యాలయం చాన్సలర్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల కార్యదర్శి లక్ష్మీరాజ్యం, ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ విలాస్ అనిల్ చవాన్, వైస్ ప్రిన్సిపాల్ పీవి నాగేశ్వరరావు హాజరయ్యారు. ఫోరెన్సిక్స్ సైన్స్ విద్యా వ్యాప్తికి పత్రిక చేసిన కృషిని ప్రముఖులు ప్రశంసించారు. పత్రికను జాతీయ స్థాయిలో విజయవంతం చేయడంలో సహకారం అందించినందుకు సంపాదకీయ బృందం, ఆదర్శిస్తున్న పాఠకులకు కృతజ్ఞతలు తెలిపారు.

అమెరికాలో ఆదిత్య పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

గండేపల్లి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలోని గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్యలో ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసిన ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేస్తూ అమెరికా చుట్టుప్రక్కల నగరాల్లో నివశిస్తున్నారు. అమెరికా డల్లాస్ పరిసర ప్రాంతాల్లో ఉంటున్న 80మంది ఆదిత్య పూర్వ విద్యార్థులు కుటుంబసభ్యులతో కలుసుకున్నారని ఆదిత్య యూనివర్శిటీ ప్రోచాన్సలర్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆదిత్య యూనివర్శిటీ డిప్యూటీ ప్రోచాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డీన్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్ వి.సత్యనారాయణ, అడ్వైజర్ డాక్టర్ టీవీ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పిన ట్రాక్టర్

జగ్గంపేట రూరల్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): నరేంద్రపట్నం గ్రామంలో మట్టిలోడుతో వెళుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి ఇంటి ప్రహరీ గోడను ఢీకొంది. దీంతో గోడ ధ్వంసమైంది. ట్రాక్టర్ ఇంజన్ ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. కొద్దిసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. జేసీబీ సహాయంతో ట్రాక్లర్లు బయటకు తీశారు.